క్లుప్తంగా

క్రీడలతో ప్రత్యేక గుర్తింపు



కాశిబుగ్గ: క్రీడల్లో రాణిస్తే ప్రత్యేక గుర్తింపు లభిస్తుందని నెహ్రూ యువ కేంద్రం అధికారి అన్వేష్ అన్నారు. వరంగల్ ఓసిటీ స్టేడియంలో నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జిల్లా స్పోర్ట్స్ మీట్‌లో ఆదివారం అథ్లెటిక్స్, బ్యాడ్మింటన్ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా బ్యాడ్మింటన్‌లో గీసుకొండ ప్రథమ స్థానం, సంగెం మండలం జట్టు రెండో స్థానంలో నిలిచింది. అథ్లెటిక్స్‌లో నర్సంపేట మొదటి స్థానం, గీసుకొండ జట్టు రెండో స్థానంలో నిలిచింది. విజేత జట్లకు అన్వేష్ బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో ఫిజికల్ డైరెక్టర్లు, క్రీడాకారులు, భారత యువసేన యూత్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

రాజ్‌కుమార్ శాస్త్రికి పురస్కారం



కాశిబుగ్గ: యూఎస్ఏ ఆస్ట్రాలజీ ఫెలోషిప్ అవార్డు, మహర్షి అగస్త్య జ్యోతిష్యరత్న అంతర్జాతీయ పురస్కారాన్ని నగరంలోని కొత్తవాడకు చెందిన జ్యోతిష్య వాస్తు పండితుడు, పురోహితుడు జి.రాజ్‌కుమార్ శాస్త్రి అందుకున్నారు. ఇంటర్నేషనల్ ఆలిండియా ఫెడరేషన్ ఆఫ్ ఆస్ట్రాలజీ ప్రముఖ జ్యోతిష్య సంస్థల విశ్వ విద్యాయాల సంయుక్త నిర్వహణలో బెంగుళూరులో శనివారం నిర్వహించిన పేరెంటల్ ఆస్ట్రాలజీ లైవ్ టాక్ షోలో పురస్కారాన్ని రాజ్‌కుమార్ స్వీకరించారు.

జర్నలిస్టులుగా గుర్తించాలి

హన్మకొండ చౌరస్తా: ఆకాశవాణిలో పనిచేస్తున్న క్యాజువల్ అనౌన్సర్, క్యాజువల్ కాంపెరర్స్‌గా పనిచేస్తున్న ఉద్యోగులను జర్నలిస్టులుగా గుర్తించాలని మీడియా అకాడమీ చైర్మన్ నారాయణను ఆ సంఘం అధ్యక్షుడు చిరంజీవి కోరారు. హనుమకొండలోని పబ్లిక్‌గార్డెన్‌లో అనౌన్సర్లు, కాంపెరర్ల సంఘం సమావేశం ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజానికి ఉపయోగపడే కార్యక్రమాల్లో భాగస్వామ్యులం అవుతున్నామని తెలిపారు. కార్యక్రమంలో మగ్దూం, శ్యాం, ఎల్లయ్య, శ్రీనివాస్, కిషోర్ పాల్గొన్నారు.

జీవన్‌కు డాక్టరేట్



కేయూ క్యాంపస్: కాకతీయ యూనివర్సిటీ ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్‌స్ట్రుమెంటేషన్ విభాగం పరిశోధకుడు బత్తిని జీవన్‌కు యూనివర్సిటీ డాక్టరేట్ ప్రకటించింది. పర్‌ఫార్మెన్స్ ఇంప్రూవ్‌మెంట్ ఆఫ్ ఫిన్‌పెట్ బేస్డ్ డిజిటల్ వీఎల్ఎస్ఐడీ కాడర్స్ మల్టిప్లెక్సర్స్ అండ్ థెయిర్ అప్లికేషన్స్ అనే అంశంపై అసిస్టెంట్ ప్రొఫెసర్ శివాని పర్యవేక్షణలో సమర్పించిన పరిశోధనాత్మక సిద్ధాంత గ్రంథానికి జీవన్‌కు డాక్టరేట్ ప్రదానం చేసినట్లు కేయూ పరీక్షల నియంత్రణాధికారి ప్రొఫెసర్ మల్లారెడ్డి తెలిపారు.

బాలానగర్ కాలనీ ఏర్పాటు

హసన్‌పర్తి: 55వ డివిజన్‌లోని బాలానగర్ (జక్కుల బాలరాజు, నాగయ్య, రాములు) కాలనీని ఆదివారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ జక్కుల రజిత మాట్లాడుతూ కాలనీలో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తానని చెప్పారు. గణేష్ మండపం నిర్మాణానికి రూ.2లక్షలు, భూమి కోసం రూ.9లక్షలు విరాళంగా ప్రకటించారు.

సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం విఫలం

పరకాల : విద్యారంగ సమస్యల పరిష్కారంలో తెలంగాణ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద శ్రీకాంత్ ఆరోపించారు. రాష్ట్రంలోని హాస్టల్ విద్యార్థులకు మెస్ కాస్మోటిక్ చార్జీలను పెంచాలని కోరుతూ ఎస్ఎఫ్ఐ నాయకులు పరకాల పట్టణంలోని బీసీ వేల్ఫేర్ హాస్టల్ ముందు విద్యార్థులతో కలిసి ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా మంద శ్రీకాంత్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలో విద్యార్థులకు ధరలకు అనుకూలంగా కాస్మోటిక్ చార్జీలను పెంచడం లేదన్నారు. ఎస్ఎంహెచ్ హాస్టల్స్‌కు సొంత భవనాలు లేకపోవడంతో అద్దె భవనాల్లో కనీస సదుపాయాలు లేక తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం హాస్టల్స్‌కు సొంత భవనాలు నిర్మాణం చేయాలని లేని పక్షంలో ఉద్యమాలను ఉధృతం చేస్తామన్నారు. ఈ ఆందోళనలో జిల్లా ఉపాధ్యక్షుడు బొచ్చు కల్యాణ్, విష్ణు, బొచ్చు ఈశ్వర్, బొచ్చు నితిన్, నరేష్‌కుమార్, మహేందర్, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

చేయూత

శాయంపేట : మండల కేంద్రానికి చెందిన బాసని సమ్మయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా అతని కుమారుడు వేణుగోపాల్‌తో పదో తరగతి చదువుకున్న స్నేహితులు ఆదివారం వారి కుటుంబ సభ్యులకు రూ.10వేల సాయం అందజేశారు. బత్తుల శ్రీధర్, బత్తుల కార్తిక్, కోట కిషన్, గట్టు శ్రీను, బాసని రమేష్, కరీంపాషా, రమేష్, రంజిత్, శ్రీకాంత్, రాజుకుమార్‌పాల్గొన్నారు.

తాగునీటికి తప్పని తండ్లాట

- నీటి కోసం ప్రజల తిప్పలు
- మిషన్‌భగీరథ పైపు లైన్లు అస్తవ్యస్తం
- ఇంకా సరిచేయని అధికారులు



ఎయిర్ వాల్వ్ నుంచి సొంతంగా పైపులు ఏర్పాటు చేసుకుని నీటిని వాడుకుంటున్న ప్రజలు



ట్యాంకు నుంచి ఏర్పాటు చేసుకున్న పైపులు

సంగెం : మండలంలోని మొండ్రాయిలోని ప్రజలకు తాగునీటి తండ్లాట తప్పడం లేదు. గ్రామంలో ఏ వాడలో చూసిన తాగునీరు దొరకని వాడలున్నాయి.. కాని మద్యం దొరకని వాడలు లేవంటే అతిశయోక్తి కాదు. నిబంధనల మేరకు ఇంటింటికి మిషన్‌భగీరథ పైపులైన్ ద్వారా నల్లాల కనెక్షన్లు ఇవ్వకపోవడం వల్లనే గ్రామంలోని పలు వాడల్లో నీటి ఎద్దడి నెలకొంటున్నదని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నల్లాల ద్వారా నీరు సరిగ్గా రాకపోవడంతో ట్యాంక్, ఎయిర్ వాల్వ్‌ల వద్ద నీటిని తెచ్చుకోవాల్సిన పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గతంలో పలుమార్లు పత్రికల్లో కథనాలు వచ్చినా అధికారులు, ప్రజాప్రతినిధుల్లో స్పందన అంతంత మాత్రమేనని ఆందోళన చెందుతున్నారు. ఉన్నతాధికారులకు మాత్రం గ్రామంలో నీటి సరఫరా సక్రమంగా వస్తున్నట్లు నివేదికలు ఇచ్చి చేతులు దులుపుకుంటున్నారని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కాగా మొండ్రాయిలోని నీటి ఎద్దడి గురించి గతేడాది మే 6న సాక్షిలో ప్రచురితమైన 'భగీరథ.. తాగునీటికి తప్పని వ్యథ' అనే శీర్షికన కథనంపై భగీరథ అధికారులు హడావిడి చేసి కొంత మేరకు పనులు చేయించి వదిలివేశారు. దీంతో ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా తయారైంది. ఈ విషయంపై గ్రామానికి చెందిన ఎన్నారై ఒకరు స్పందించి పత్రిక కథనాన్ని రాష్ట్ర సీఎస్‌కు ట్విట్టర్ ద్వారా ట్యాగ్‌చేసినప్పటికి స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారుల్లో మాత్రం చలనం లేదు. గ్రామంలో ఇప్పటికి నీటి ఎద్దడికి అద్దం పట్టే విధంగా పలువురు వాటర్ ట్యాంకు నుంచి తమ ఇళ్లకు ఫైబర్ పైపులు వేసుకుని నీటి వాడుకుంటున్నారు. మరో వాడలో ఎయిర్ వాల్వ్‌కు నల్లా బిగించి ఆ వాడలోని వారంతా పైపులు వేసుకుని వాడుకుంటూ నీటి అవసరాలు తీర్చుకుంటున్నారు. ఇలా అవకాశం లేని వారందరు నీటికోసం పడరాని పాట్లు పడుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించి గ్రామంలోని అన్ని వాడల్లోని ప్రజలందరికి తాగునీరు వచ్చేలా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేస్తున్నారు.

పేదలకు వరం సీఎంఆర్‌ఎఫ్

- ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి



చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి

నర్సంపేట : వైద్యం చేయించుకునే ఆర్థిక స్తోమత లేని పేదలకు సీఎం రిలీఫ్ ఫండ్ వరంలా మారిందని ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. ఈ మేరకు నర్సంపేట పట్టణానికి చెందిన నాగనబోయిన రవీందర్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా ఎమ్మెల్యే ప్రత్యేక చొరవతో ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన రూ.3.7లక్షల విలువైన సీఎంఆర్‌ఎఫ్ చెక్కును ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆదివారం బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో నాగెల్లి వెంకటనారాయణగౌడ్, టీఆర్ఎస్ నాయకుడు కిషన్, తదితరులు పాల్గొన్నారు.

మహాసభకు తరలిన జర్నలిస్టులు

హైదరాబాద్‌లో నిర్వహిస్తున్న టీయూడబ్ల్యూజే(టీజేఎఫ్) ద్వితీయ రాష్ట్ర మహాసభలకు ఆదివారం నర్సంపేట డివిజన్ నుంచి జర్నలిస్టులు వాహనాల్లో తరలివెళ్లారు. ఈ మేరకు పట్టణంలోని ఆర్‌అండ్‌బీ అతిథిగృహం వద్ద పాత్రికేయులు తరలివెళ్లే వాహనాలను ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జర్నలిస్టులు తమ హక్కుల కోసం ఐక్యంగా కృషి చేయాలని అన్నారు. జర్నలిస్టులు ఉగ్గిడి శివుడు, కారుపోతుల విజయ్‌కుమార్, గొడిశాల సదానందం, ఎర్రబెల్లి విద్యాసాగర్, పానగంటి స్వామి, పుల్లూరి శ్రీనివాస్‌గౌడ్, వడ్లకొండ పవిత్రన్, బుర్ర వేణుగౌడ్, ఆకారపు స్వామి, మునిగె ప్రభాకర్, బొనగాల రమేష్, ఎండి.వహీద్, అశోక్, రాజు, రమేష్, ఇబ్రహీం, వెంకటనారాయణ, పెసరు శ్రీనివాస్, వివిధ మండలాల జర్నలిస్టులు పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న ఎస్సై తదితరులు

చెన్నారావుపేట : భవన నిర్మాణ కార్మిక సంఘం నూతన క్యాలెండర్లను చెన్నారావుపేట ఎస్సై తోట మహేందర్ ఆవిష్కరించారు. ఈ మేరకు పోలీస్‌స్టేషన్ ఆవరణలో ఆదివారం భవన నిర్మాణ కార్మిక(తాపీ మేస్త్రీల సంఘం) నూతన క్యాలెండర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బండి ఉపేందర్, మహ్మద్ అమిరుద్దీన్, ఎదురబోయిన వీరేంద్రనాథ్,అల్లాడి వెంకటనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

ఎన్నిక

చెన్నారావుపేట : తెలంగాణ తెలుగుదేశం పార్టీ మండల కమిటీ నూతన కార్యవర్గాన్ని ఆదివారం బీసీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు అడుప నర్సింగరావు ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా మల్లాటి వీరారెడ్డి, ప్రధాన కార్యదర్శిగా అల్లాడి వెంకటనారాయణలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎండి.జాన్‌వియా, గుండెబోయిన భిక్షపతి, కుక్కల సాంబయ్య, అడుప మహేష్, శీలం సాంబయ్య, రజాకర్, తదితరులు పాల్గొన్నారు.

'బీఆర్‌ఎస్‌లో చేరలేదు'

చెన్నారావుపేట : మండలంలోని 16చింతల్‌తండా గ్రామం నుంచి పలువురు కాంగ్రెస్ కార్యకర్తలు బీఆర్‌ఎస్ పార్టీలో చేరారని ప్రచారం చేయడం సరికాదని కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు బానోత్ రమేష్‌నాయక్ అన్నారు. ఈ మేరకు మండల కేంద్రంలో ఆదివారం విలేకరుల సమావేశంలో రమేష్ మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ నుంచి బీఆర్‌ఎస్ పార్టీలోకి ఎవరు మారలేదని, కావాలనే ప్రచారం చేస్తున్నారని అన్నారు. బీఆర్‌ఎస్ పార్టీ వారికే కండువాలు కప్పి ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అత్యుత్సాహం ప్రదర్శిస్తున్నాడని విమర్శించారు. రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీ నుంచి మాజీ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి నేతృత్వంలో నర్సంపేటలో కాంగ్రెస్ జెండా ఎగురవేయడం ఖాయమని అన్నారు.

అసత్య ప్రచారాలు తిప్పికొట్టాలి

పరకాల : పనిపాట లేకుండా గ్రామాల్లో బీజేపీ నాయకులు చేస్తున్న అసత్య ప్రచారాలను తిప్పికొట్టాలని పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పిలుపునిచ్చారు. బీజేపీ పేరు చెప్పుకుంటూ గ్రామాల్లో, వాడ వాడకు తిరిగే నాయకులను, కార్యకర్తలను ఆ పార్టీ పరిపాలిస్తున్న రాష్ట్రాల్లో ఏమేమి సంక్షేమ పథకాలు అమలు అవుతున్నాయో ప్రశ్నించాలన్నారు. ఆదివారం ప్రగతి సింగారంలోని తన నివాసంలో పరకాల మండలంలోని అలియాబాద్, కామారెడ్డిపల్లె, పోచారం, వెల్లంపల్లి, పైడిపల్లి గ్రామాలకు చెందిన బీఆర్‌ఎస్ ముఖ్యకార్యకర్తలతో ఎమ్మెల్యే ధర్మారెడ్డి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీఆర్‌ఎస్‌ను తిరిగి అధికారంలోకి తీసుకొచ్చేందుకు కార్యకర్తలంతా సైనికుల్లా పనిచేయాలన్నారు. దేశంలోనే తిరుగులేని శక్తిగా మారబోతున్నందున బీజేపీ నాయకులు జీర్ణించుకోలేక ప్రజలను పక్కదోవపట్టించే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను గ్రామాల్లోని ప్రతి ఇంటింటికి తిరిగి వివరించాలన్నారు. అభివృద్ధికి సహకరించకుండా బీజేపీ నాయకులు చేస్తున్న కుట్రలను త్వరలోనే తెలిసోచ్చే విధంగా ప్రజలు బుద్ధి చెప్పటం ఖాయమన్నారు.

సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం



సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభిస్తున్న సునీత

నల్లబెల్లి : మండలంలోని కన్నారావుపేట, పద్మపురం, బుచ్చిరెడ్డిపల్లి గ్రామాల్లో మంజూరైన సీసీ రోడ్డు నిర్మాణ పనులను ఎంపీపీ ఊడుగుల సునీత ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సునీత మాట్లాడుతూ గ్రామాభివృద్ధిలో ప్రజలు భాగస్వాములు కావాలని కోరారు. గ్రామాల అభివృద్ధే ధ్యేయంగా తెలంగాణ ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు తంగేళ్ల నిర్మల, లూనత్ వెంకన్న, ఎంపీటీసీ ఏడాకుల రవిందర్, నాయకులు ఇట్టే కృష్ణారెడ్డి, కొండెం భిక్షపతి, అశోక్, రవి, రాంబాబు, యాకుబ్, మూర్తి, బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి




వాహనాలను తనిఖీ చేస్తున్న పోలీసులు

వర్ధన్నపేట : ట్రాఫిక్ నిబంధనలు తప్పకుండా పాటించాలని వర్ధన్నపేట సీఐ సదన్‌కుమార్ అన్నారు. చైన్ స్నాచింగ్ మితిమీరడంతో ఆదివారం సీఐ ఆధ్వర్యంలో ఎస్సై రామారావు, పోలీస్ సిబ్బంది వర్ధన్నపేటలో జాతీయ రహదారిపై వాహనాలను విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. ప్రతి వాహనాన్ని ఆపి సంబంధిత పత్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ పట్టణంలో లేదా గ్రామాల్లో ఎవరైనా అనుమానితులుగా కనిపిస్తే వెంటనే తమకు సమాచారం అందించాలన్నారు. అదే విధంగా రోడ్లపై నడుచుకుంటూ వెళ్లే సమయంలో ముఖ్యంగా మహిళలు అప్రమత్తంగా ఉండాలన్నారు. రెండు రోజులుగా పలు ప్రాంతాల్లో గొలుసు దొంగలు పేట్రేగిపోవడంతో సీపీ రంగనాథ్ ఆదేశాల మేరకు తాము విస్తృత తనిఖీలు చేపట్టడం జరిగిందన్నారు. అదే విధంగా వాహనం నడిపే ప్రతి వ్యక్తి డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలన్నారు. డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాన్ని నడిపితే ఆ వాహనాన్ని సీజ్ చేస్తామని హెచ్చరించారు. కారు డ్రైవింగ్ సమయంలో సీటు బెల్టు పెట్టుకోవాలని, ద్విచక్రవాహన దారులు హెల్మెట్ ధరించాలన్నారు. లేని పక్షంలో జరిమానాలతో పాటు శిక్ష పడే విధంగా కేసులు నమోదు చేయాల్సి వస్తుందని ఆయన అన్నారు.

వాహనాల తనిఖీ

ఆత్మకూరు : అంతర్ రాష్ట్ర దొంగల ముఠా రాష్ట్రంలోని ఆరు శనివారం అరగంటలో చైన్ స్నాచింగ్‌కు పాల్పడి వరంగల్ జిల్లా వైపునకు వచ్చారనే అనుమానంతో ఆదివారం ఏసీపీ శివరామయ్య, ఆత్మకూరు సీఐ గణేష్‌కుమార్ జాతీయ రహదారిపై గుడెప్పాడ్ వద్ద చెక్ పోస్ట్ నిర్వహించి ప్రతి వాహనాన్ని తనిఖీ చేశారు. అనంతరం ఏసీపీ మాట్లాడుతూ.. చైన్ స్నాచింగ్ చోరీలకు పాల్పడే ముఠాను కమిషనరేట్ పోలీసులు గుర్తించి ఫొటోలను సామాజిక మాధ్యమాల్లో విడుదల చేశారని చెప్పారు. అనుమానాస్పదంగా ఎవరైనా కనిపిస్తే గుర్తించి వెంటనే డయల్-100కు లేదా.. స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు.

ఉత్సాహంగా సంక్రాంతి ముగ్గుల పోటీలు



ముగ్గుల పోటీలో పాల్గొన్న మహిళలు

మడికొండ: సంక్రాంతి పండుగ సందర్భంగా కాజీపేట మండలం మడికొండలోని శ్రీవేదవ్యాస పబ్లిక్ స్కూల్‌లో ఆదివారం సంక్రాంతి ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈమేరకు 40 మందికి బహుమతులు ప్రదానం చేశారు. ముఖ్యఅతిథిగా సేవా భారతి జిల్లా కార్యదర్శి హనుమారెడ్డి మాట్లాడుతూ చీకటి నుంచి వెలుగు వైపు నడిపించి, సమాజంలో మార్పు తీసుకువచ్చే పండుగ సంక్రాంతి అని పేర్కొన్నారు. కాగా, కార్యక్రమానికి న్యాయనిర్ణేతలుగా రజిత, వసుంధర వ్యవహరించారు. కార్యక్రమంలో అమరేందర్‌రెడ్డి, సేవా సమితి అధ్యక్షుడు డాక్టర్ పున్నం వీరారెడ్డి, కార్యదర్శి డాక్టర్ వెంకటనారాయణ, అనిత, సంపత్‌రెడ్డి, లక్ష్మి, తాజున్నీసా, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న ముగ్గుల పోటీలు

వరంగల్ చౌరస్తా: వరంగల్ గోవిందరాజుల గుట్ట ప్రవేశ ప్రాంగణంలో మహిళలు ఆదివారం వేసిన ముగ్గులు ఎంతగానో ఆకట్టుకున్నాయి.

చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలి



ఖిలా వరంగల్: విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని వరంగల్ తవక్కల్ వెల్ఫేర్ ట్రస్ట్ చైర్మన్ ఎం ఏ.జబ్బార్ సూచించారు. వరంగల్ కరీమాబాద్ రోడ్డు ఎస్ఆర్ఆర్ తోటలోని తవక్కల్ వెల్ఫేర్ ట్రస్ట్ ప్రధాన కార్యాలయంలో జబ్బార్‌ను క్రికెట్ జట్టు క్రీడాకారులు ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరీమాబాద్ రామస్వామి క్రీడాప్రాంగణంలో నన్నపునేని నరసింహమూర్తి చారిటబుల్ ట్రస్ట్ సహకారంతో జరగనున్న తెలంగాణ రాష్ట్ర స్థాయి క్రికెట్ పోటీల్లో విజయం సాధించి ఓరుగల్లు కీర్తిని చాటాలని సూచించారు. అనంతరం క్రికెట్ జట్టుకు ఆర్థిక చేయూతనందించి అభినందించారు. కార్యక్రమంలో ఎండి.చాంద్ పాషా, క్రికెట్ టీమ్ కెప్టెన్ అరీపొద్దీన్, అబ్దుల్ అజీజ్, అఫ్రోజ్, అమీర్, మున్నా, ఖలీద్, ఆసిఫ్ తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయాలను వినియోగించుకోవాలి



పుస్తకాలు అందజేస్తున్న ఎంపీపీ ప్రకాశ్‌రావు

ఖానాపురం : గ్రామీణ ప్రాంతాల్లోని నిరుద్యోగులు గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ వేములపల్లి ప్రకాశ్‌రావు అన్నారు. ఈ మేరకు మండలంలోని బుధరావుపేట గ్రామంలో దాతల సహకారంతో పుస్తకాలను కొనుగోలు చేసి ఆదివారం గ్రంథాలయానికి అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ప్రస్తుతం ప్రభుత్వం విడుదల చేస్తున్న నోటిఫికేషన్లలో ఉద్యోగాలు సాధించడానికి నిరుద్యోగులకు గ్రంథాలయాల్లోని పుస్తకాలు చాలా ఉపయోగపడతాయన్నారు. యువతీ, యువకులు సమయాన్ని వృథా చేయకుండా గ్రంథాలయంలో సమయం కేటాయించుకోని పుస్తకాలతో కుస్తీపడితే ఉద్యోగాలను సాధించడానికి అవకాశం ఉంటుందన్నారు. అందివస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. నిరుద్యోగుల కోసం గ్రంథాలయాల్లో మరిన్ని పుస్తకాలు సమకూర్చుకోవడానికి దాతలు ముందుకు రావాల్సిన అవసరం ఉందన్నారు. గ్రంథాలయానికి తోడ్పాటునిస్తున్న వెంకటేశ్వర్లు, దాతల సహకారంతో పుస్తకాలు కొనుగోలు చేసిన షేక్ సులేమాల్, యాకన్న, రాజు, శ్రీశైలంలను అభినందించారు. కార్యక్రమంలో సర్పంచ్ కాస ప్రవీణ్‌కుమార్, మౌలాన, నాగరాజు, రవి, మధుకర్, ఎల్లగౌడ్, తదితరులు పాల్గొన్నారు.

పార్టీ బలోపేతానికి కృషి చేయాలి



మాట్లాడుతున్న జగన్‌మోహన్ రెడ్డి

ఖానాపురం : కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడానికి ప్రతీ కార్యకర్త కృషి చేయాలని పీసీసీ సభ్యుడు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి, నెక్కొండ కాంగ్రెస్ బ్లాక్ అధ్యక్షుడు ఎడ్ల జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. ఆదివారం కాంగ్రెస్ పార్టీ మండల నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. పార్టీ మండల అధ్యక్షుడిగా శాఖమూరి హరిబాబు, కార్యనిర్వాహక అధ్యక్షులుగా సారంగపాణి, రవీందర్, ఉపాధ్యక్షులుగా రాములు, జగన్, ప్రధాన కార్యదర్శిగా పొడుపుగంటి మధు, సహాయ కార్యదర్శులుగా మీసం రవీందర్, రాజ్‌కుమార్, కోశాధికారిగా మచ్చ వెంకన్న, సభ్యులుగా లక్ష్మణాచారి, రమేష్, మల్లేష్, రమేష్, స్వామిదాస్, మోహన్, రాజయ్య, ఎల్లగౌడ్, అనిల్, రవిలు ఎన్నికయ్యారు. అనంతరం రంజిత్‌రెడ్డి, జగన్‌మోహన్‌రెడ్డిలు మాట్లాడారు. ప్రజా వ్యతిరేక విధానాలు అవలంభిస్తున్న బీఆర్‌ఎస్‌కు బుద్ధి చెప్పడానికి ప్రజలను సిద్ధం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ మాజీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, ఎంపీటీసీ పూల్‌సింగ్, మండల మాజీ అధ్యక్షుడు వెంకటప్రసాదరావు, బీసీ సెల మండల అధ్యక్షుడు శ్రీనివాస్, సొసైటీ డైరెక్టర్ అచ్యుతం పాల్గొన్నారు.

మున్నూరుకాపు సంఘం కమిటీ ఎన్నిక



నియామకపత్రం అందజేస్తున్న బాధ్యులు

నర్సంపేట : మున్నూరుకాపు సంఘం నర్సంపేట మున్సిపాలిటీలోని 24డివిజన్లలో కమిటీలను పూర్తి చేయాలని జిల్లా అధ్యక్షుడు దామెరొట్టి ఉత్తరయ్య, నియోజకవర్గ కన్వీనర్ నాగిశెట్టి ప్రసాద్‌ల ఆదేశించారు.ఈ మేరకు ఆదివారం పట్టణంలోని 17వ వార్డు కమిటీని మున్సిపాలిటీ కోఆర్డినేటర్ నూకల కృష్ణమూర్తి నియమించారు. అధ్యక్షుడిగా తోట సుదర్శన్, ఉపాధ్యక్షులుగా పిల్లల భిక్షపతి, అప్పల శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శి అప్పల సుదర్శన్, జాయింట్ సెక్రటరీలుగా అప్పల శివతేజ, పురేటి రంజిత్‌కుమార్, సెక్రటరీలుగా తోట సారంగం, అప్పల మనితేజ, ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా తోట శ్రీనివాస్, అప్పాల రాజేష్, కోశాధికారి గడ్డం హరిబాబు, కార్యవర్గ సభ్యులుగా అప్పాల రాము, పిల్లల ఉప్పలయ్య, బండి కుమార్, సుంకరి సాంబయ్యలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కో ఆర్డినేటర్ నాగిశెట్టి ప్రసాద్, నాడెం సాంబయ్య, మండల అధ్యక్షుడు వేల్పుల సాంబయ్య,న పట్టణ అధ్యక్షుడు కొలిశెట్టి పూర్ణచందర్‌రావు, తదితరులు పాల్గొన్నారు.

లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ



చెక్కులు అందుకున్న వారితో ఎమ్మెల్యే రమేష్

హసన్‌పర్తి: హసన్‌పర్తి మండలంలోని పలు గ్రామాలకు చెందిన 158మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను ఎమ్మెల్యే అరూరి రమేష్ పంపిణీ చేశారు. హసన్‌పర్తిలోని శుభమస్తు గార్డెన్‌లో ఆదివారం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు వరంలాంటివని అన్నారు. అలాగే, మరో 38మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను అందజేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు జక్కుల రజిత, దివ్యారాణి, ఎంపీపీ కేతపాక సునీత, జెడ్పీటీసీ సభ్యురాలు రేణుకుంట్ల సునీత, బీఆర్‌ఎస్ డివిజన్ అధ్యక్షులు పావుశెట్టి శ్రీధర్, నరెడ్ల శ్రీధర్, అటికం రవీందర్, చల్లా వెంకటేశ్వర్ రెడ్డి, వీక్టర్‌బాబు, పీఏసీఎస్ చైర్మన్లు ఉదయ్‌కుమార్ రెడ్డి, గోపాల్‌రెడ్డి, మేర్గు రాజేష్, జక్కు రమేష్, రైతు బంధు సమితి మండల కోఆర్డినేటర్ అంచూరి విజయ్, బండి రజనీకుమార్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు వీసం సురేందర్‌రెడ్డి, చకిలం రాజేశ్వర్‌రావు, భూపాల్ తదితరులు పాల్గొన్నారు.

కరపత్రాల ఆవిష్కరణ

ఐనవోలు: కొండపర్తిలో ఫిబ్రవరి 8 నుంచి 12 వరకు ధ్వజస్తంభం, గ్రామ దేవత బొడ్రాయి ప్రతిష్ఠ నిర్వహిస్తున్నారు. ఈనేపథ్యంలో కొండపర్తి గ్రామస్తులు ఆదివారం ఎమ్మెల్యే అరూరి రమేష్‌ను హనుమకొండలోని ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా ధ్వజస్తంభం, గ్రామ దేవత బొడ్రాయి ప్రతిష్ఠాపన ఉత్సవాలకు సంబంధించిన కరపత్రాలను ఎమ్మెల్యే ఆవిష్కరించారు. అనంతరం గ్రామస్తులు ఎమ్మెల్యేను ఉత్సవాలకు హాజరుకావాలని ఆహ్వానించారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు పోలెపల్లి శంకర్‌రెడ్డి, మండల వైస్ తంపుల మోహన్, ధర్గా సొసైటీ వైస్ చైర్మన్ మాదాసు బాబు, సర్పంచ్ కట్కూరి రాజమణి, ఉప సర్పంచ్ సంపత్‌రావు, కట్కూరి రాజు, పిట్టల సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

రాయపర్తి : మండలకేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఆదివారం పూర్వవిద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా 2002-2003 బ్యాచ్ పూర్వ విద్యార్థులు 20ఏళ్ల తర్వాత పాఠశాల ప్రాంగణంలో కలుసుకున్నారు. నాటి తీపి గుర్తులను నెమరువేసుకున్నారు. అనంతరం పూర్వ ఉపాధ్యాయులైన పరాశరం నరసింహాచారి, రాంనర్సయ్య, రఘునందరెడ్డి, ఉపేందర్‌రెడ్డి, రావుల భాస్కర్‌రావులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు ఐత శ్రీనివాస్, గారె రఘుపతి, బి.నవీన్, మహేందర్, ఉమ, రజిత, స్రవంతి, అనిల్, అశోక్ పాల్గొన్నారు.